# శ్రద్ధాంజలి

- ఎమ్. హేమలత

ంచానికి ఆనుకుని వున్న ఈజీ ఛైర్‌లో కూచుని ఏదో ఆలోచిస్తున్నాడు శ్రీధర్.

రే... అదేంటి మీరింకా నిద్రపోలేదా? ఇప్పుడు టైం ఎంతయిందో తెలుసా? ెగంట కావస్తోంది. మళ్ళీ పొద్దుటే మీరు హాస్పిటల్‌కు వెళ్లాలి. పడుకోండి. పడు టే అదే నిద్ర వస్తుంది'' అనునయంగా అంటూ భర్త దగ్గరకు వచ్చింది కోమలి.

ళ్ళను కప్పి వుంచిన తన చేతుల్ని తొలగించి కోమలికేసి చూసాడు శ్రీధర్.

కళ్లల్లో కదలాడుతున్న కన్నీటిని చూసి చలించిపోయింది కోమలి.

ా..ఛా... ఏంటండీ మీరు మరీనూ. డాక్టరయి మీరే ఇలా బిహేవ్ చేస్తే ఇక నేనేం చెప్పగలను. కి సలహాలు ఇవ్వవలసినవారు మీరే ఇలా డీలా ోతే ఎలా? 'జాతస్య మరణం ధృవం' అన్న తి మీకు ప్రత్యేకంగా చెప్పక్కర్లేదనుకుంటాను. య్య పోవడం మీకు తీరని ఆవేదన కలిగిస్తుంది. ను. కానీ మీరొక్కటి మర్చిపోతున్నారు. వారా రెండుమార్లు, ఒక్కోమారు, మూడుమార్లు ాలిసిస్ చేసుకుంటూ అత్తయ్య అనుభవించిన తన మీరు కళ్లారా చూసారు. మీరు కొడుకుగా కు చేయగలిగినంతా చేసారు. ఆ భగవంతుని మరో విధంగా వుంది. మీరు డాక్టర్లే కానీ ళ్ళు కారు కదా'' శ్రీధర్ భుజంమీద చేయివేసి ర్పుగా అంది కోమలి.

మ్మ పోయినందుకు కాదు కోమలీ నా బాధ. మ్మను ఇంకాస్త ప్రేమగా, లాలనగా, జాగ్రత్తగా సుకోలేదేమో అన్న అపరాధ భావం నన్ను ాడుతోంది. 'నాయనా శ్రీధర్! ఈ డయాలిసిస్ నాకొద్దు బాబూ' అంటూ వేదనగా నావైపు చూసి ుడు అమ్మను కోప్పడి డయాలిసిస్ తప్పద ్ల త్వరగా తయారవమని బలవంతం చేసి కిడ్నీ ంర్‌కి తీసుకెళ్లేవాడిని. అమ్మపట్ల ఈమధ్య నేను పించిన కాఠిన్యాన్ని తలుకుంటే నాపట్ల నాకే సిగ్గే ది.''

ఇది మరీ బాగుంది. చిన్నప్పుడు మీకు జబ్బు నప్పుడు మందులు వేసుకొమ్మని మీరు మారం అత్తయ్య ఎన్నిమార్లు మిమ్మల్ని కోప్పడి డరు. 'అయ్యో పిల్లవాడ్ని అనవసరంగా తిట్టానే, ్నే' అని ఆమె బాధపడ్తూ కూచుని వుంటే మీరు గి పెద్దవారై ఇలా డాక్టరై వుండేవారా? పిల్లల చికోసం పెద్దవాళ్లలా చేయడం సహజం. అలాగే స్థులయిన తమ తల్లిదండ్రుల్ని వాళ్ళ పిల్లలు ా తమ బిడ్డల్లాగా భావించి మసలుకోవడం ా అంతే సహజం. అలా మసలుకోవడంలో ంగానేనండి మీరు మీ అమ్మగార్ని కోప్పడడం.''

కోమలి మాటలకు శ్రీధర్ కొంత సేదతీరినట్లయి కృతజ్ఞతాపూర్వకంగా ఆమెవైపు చూసాడు. మళ్ళీ ఏమనుకున్నాడో-

"అంతేకాదు కోమలీ! చనిపోయిన నా తల్లి అంత్య క్రియలు, ఉత్తరక్రియలు సరిగ్గా జరిపించలేదట నేను. కొడుకుగా నా తల్లిపట్ల నా కనీస కర్తవ్యం కూడా నిర్వ ర్తించలేదట నేను. అమ్మ ఆత్మ క్షోభిస్తూ ఉంటుం దట.''

"అని ఎవరన్నాండీ? అలా అన్నవాళ్ళెవరో నాకొ క్కమారు చూపించండి'' కోపంగా అంది కోమలి.

"ఎవరో అంటే నేనింత బాధపడేవాడ్ని కాదు కోమలి. ఆ రోజు అనంత్ మామయ్య అతని బంధు వుల ముందు ఆ మాటలనడం నేను విన్నాను. ఎంత యినా అమ్మకు తమ్ముడు కదా. నాకెందుకో ఆత్మీ యులు చనిపోయాక ఆర్భాటంగా చేసే కర్మకాండల మీద నమ్మకంలేదు. నిజం చెప్పొద్దూ అమ్మ నిర్జీవ శరీరం ముందుంచుకుని అలా చూస్తూ కూచోలేకపో యాను. అలా వుంచేకొద్దీ హార్ట్ పేషెంటయిన నాన్న గారి పరిస్థితి ఏమవుతుందో అన్న భయం కూడా నన్ను పట్టుకుంది. అందుకే అంత తొందరగా క్రిమటో రియంకి అమ్మ విగత శరీరాన్ని తీసుకెళ్లాను. అదేదో క్షమించరాని నేరమైనట్లు మామయ్య మాట్లాడుతు న్నాడు'' నొచ్చుకుంటూ చెబుతున్న శ్రీధర్‌కేసి జాలిగా చూసింది కోమలి.

"మీరు కోప్పడనంటే ఒకమాట చెప్తాను. మీ మామయ్య- వాళ్ళమ్మగార్ని ఎంత బాగా చూసుకు న్నాడో మనకు తెలియనిదా! వాళ్ళ నాన్నగారు మతి స్థిమితం కోల్పోయి ఎటో వెళ్ళిపోయి, ఓ విధంగా బ్రతికిపోయారు. అదే- మీ అమ్మమ్మగార్ని ఎన్ని అవ స్థలు పెట్టాడు మీ మామయ్య. మంచానపడ్డ ఆవిణ్ణి ఏమాత్రం పట్టించుకోకుండా 'నీ చావేదో నువ్వేచావ్' అంటూ ఇంటి వెనక చీకటి గదిలో పడేసి వుంచిన సంగతి మీ మామయ్య మర్చిపోయాడేమోకానీ మన మెలా మర్చిపోతాం. అవసాన దశలో 'నాకు చావు ఎప్పుడొస్తుందా' అంటూ ఆవిడ బాధపడని రోజం టూలేదు. ఉన్నప్పుడు అసలు పట్టించుకోని కొడుకు తల్లి మరణించాక మహా వైభవంగా ఆమె ... ర్యాలు చేశాడు. ఎవర్ని వుద్ధరించడానికి- తన ... చాటుకోడానికి కాకుంటే! అయినా, బ్రతికున్న ... షికి చేయాల్సిన సేవలు, ఉపచారాలు, జీవంలేని ... రానికి చేసేంలాభం చెప్పండి? మన మనస్సుకి మంచి అన్పించింది మనం చేసాం. అత్తయ్య ఎంతో సంతోషంగా తృప్తిగా అంటుండేవారు. 'నన్నెంత బాగా చూసుకుంటున్నాడో చూడమ్మా- శ్రీధర్ నాకోసం ఎంత డబ్బు ఖర్చుపెడ్తున్నాడో పాపం' అంటూ, అక్షరాలా అత్తయ్యగారే మిమ్మల్ని మెచ్చు కున్నారు. ఇంకొకరి సంగతి మనకెందుకు? ఆమె మరణం తర్వాత మనం ఏర్పాటుచేసే విందు భోజ నాలు, ఆమె పేర ఘనంగా నిర్వహించే వేడుకలు- అత్తయ్య చూడొచ్చారా! మీరిలా అస్తమానం అనవస రమైన అపరాధ భావంతో బాధపడ్తూంటే, మామయ్య మరింత బెంగపడ్తారు.'' కోమలి మాట లకు కొంత ఉపశమనం చెందాడు శ్రీధర్.

★ ★ ★

"కోమలీ! నాన్నకి కారు కీస్ ఇవ్వొద్దని నేనెన్ని మార్లు చెప్పాను?'' కోపంగా అంటున్న భర్తకేమని సమాధానం చెప్పాలో తోచక నిలబడిపోయింది కోమలి.

మామగారు- ఆయన కారుని ప్రాణానికి ప్రాణంగా చూసుకుంటారు. ఇతరులు వేస్తే గట్టిగా వేస్తారని, కారు ముందు తలుపులు వెనక తలుపులు తనే వేస్తారు నెమ్మదిగా.

ఒక్కమారు కీస్ ఈవమ్మా. కారు లోపలంతా దుమ్ము కొట్టుకొనిపోయింది అంటూ కీస్ తీసుకు న్నారు. సీట్లవీ- తుడుస్తారేమో అనుకుంది కానీ అలా కారేసుకొని ఎటో వెళ్ళిపోతారని కోమలి ఊహించ లేదు.

"ఇప్పుడేమైందండీ! ఈ వయస్సులో కూడా మామయ్య చాలా జాగ్రత్తగానే డ్రైవ్ చేస్తారు కదా!'' అంది కోమలి.

"సరి! అదప్పటి మాట. అమ్మ పోయాక నాన్న మానసిక పరిస్థితి ఎంత దిగజారిపోయిందో నీకేమైనా అర్థమవుతోందా? మొన్నటికి మొన్న- పక్కనే అమ్మను ఊహించుకొని 'లక్ష్మీ! భోజనానికి ముందు నాకివ్వాల్సిన టాబ్లెట్స్ ఇవ్వలేదెందుకు?' అంటూ కేకలు పెడ్తున్నారు. నేనెళ్లి టాబ్లెట్ చేతికిచ్చి, నీళ్ళ గ్లాసు అందించాను. నావేపు ఆశ్చర్యంగా చూశారు నాన్న! అప్పటికి గుర్తుకొచ్చినట్లుంది- 'ఓహూ, మీ అమ్మ లేదుకదూ! ఏంటో శ్రీధర్- తను లేదన్న సంగతే నేను నమ్మలేకుండా వున్నాను' అంటూ బాధపడ్డారు.

ఇందాక నాన్న ఏం చేశారో తెల్సా! పరధ్యానంగా కారు నడుపుతూ, ఉన్నట్లుండి మెడికల్ షాప్ ముందున్న రోడ్డు స్లోప్‌లో కారాపి, తాళాలు కారు లోనే వదిలేసి దిగిపోయారట. ఆయన వెంటనే కారు రోల్ అయిపోవడం గమనించిన మెడికల్ షాపతను గబుక్కున వెళ్ళి కారును ఆపాడట. ఎంతలో ప్రమాదం తప్పిందో చూశావా? ఇదిగో- నాన్న ఇటే వస్తున్నారు. నాన్నా! ఇకమీదట మీరు కారు ముట్టుకో

కండి ప్లీజ్. ముట్టుకున్నారంటే నామీద ఒట్టే!'' అంటూ విసురుగా గదిలోకి వెళ్ళిపోయాడు శ్రీధర్. "అలాగేలే బాబూ!'' అంటూ ఖిన్న వదనంతో తన బెడ్‌రూం లోకి వెళ్తున్న మామయ్యను జాలిగా చూసింది కోమలి. ఎవరినంటే ఎవరికి కోపం వస్తుందో అనుకుంటూ వంటగదికేసి నడిచింది కోమలి.

★ ★ ★

"కోమలీ! నాన్న టిఫిన్ తిన్నారా? ఈరోజు నాకు ఎమర్జన్సీ ఆపరేషన్ వుంది. కొంచం తొందరగా హాస్పిటల్‌కి వెళ్ళాలి'' అంటూ వంటింట్లోకి వచ్చాడు శ్రీధర్.

"టేబిల్ మీద అంతా రెడీ చేశానండీ! మీకు తెల్సు కదా- దోశెలు వేడిగా వుంటేనే- రెండు తింటారు మామయ్య. ఆయన ఇంకా పూజలోనే వున్నట్లున్నారు. కాస్త చూస్తారూ...'' అంది కోమలి, మజ్జిగ చిలుకుతూ.

పొద్దుట టీ తాగినా, టిఫిన్ అయ్యాక ఓ గ్లాసుడు మజ్జిగ పుచ్చుకుంటారు, మోహనరావుగారు- ఆయనే శ్రీధర్ తండ్రి.

పూజ గదిలోకి తొంగిచూసిన శ్రీధర్- మోహనరావు 'విష్ణు సహస్రనామం' తెరిచిపెట్టుకొని కూర్చొని వుండడం గమనించి మళ్ళీ వెనక్కి తిరిగాడు.

"డాడీ! నాకు కాలేజికి టైం అవుతోంది. మీకోసం వెయిట్ చేయడం నాక్కుదరదు. నా కైనటిక్ మీద వెళ్తున్నాను...'' అంటూ బ్యాగ్ తగిలించుకొని వెళ్ళిపోతూ, శ్రీధర్‌కేసి చూసింది దివ్య.

"ఓ.కే. బేబీ!'' అన్నాడు శ్రీధర్.

'ఎంతసేపు నాన్నగారి పూజ?' అనుకుంటూ పూజ గది లోపలికెళ్ళాడు శ్రీధర్. "నాన్నా! మీకు టిఫిన్ టైం అవడంలేదా!'' అంటూ వీపుమీద చెయ్యివేసీ వేయగానే ముందుకు వాలిపోయారు మోహనరావు. పడిపోయిన తండ్రిని ఎత్తి తన ఒళ్ళో పడుకోబెట్టుకుంటుండగానే శ్రీధర్‌లోని డాక్టర్కి అర్థమైంది- తండ్రి తనువు చాలించాడని. "కోమలీ!'' అన్న శ్రీధర్ గావు కేకవిని పరుగున వచ్చింది కోమలి. భర్త ఒడిలో మామగారి తలను చూసి, "అయ్యో! ఏమైందండీ మామయ్యకి!'' అంది ఆదుర్దాగా.

"నాన్న- అమ్మ దగ్గరకు వెళ్ళిపోయారు కోమలీ!'' ఆర్ద్రంగా అంటున్న శ్రీధర్ నోటిని గట్టిగా మూసి, "మీరూరుకోండి. మామయ్యకు హైపోగ్లైసిమీయా వచ్చినట్లుంది. డయాబిటీస్ పేషంటు కదా! పొద్దుట్నుంచి ఏమీ తీసుకోలేదు- ఓ కప్పు టీ తప్ప.




గ్లూకోజు వాటర్ కల్పి తెస్తాను...'' అంటూ ప
వెళ్ళబోతున్న కోమలిని ఆపి, ఆమె సాం
మోహనరావు శరీరాన్ని మంచం మీదకి చే
శ్రీధర్.

"దివ్య ఇంకా కాలేజికి వెళ్ళకుంటే- దాన్నొక
ఆపు'' అన్నాడు శ్రీధర్.

"దివ్య ఎప్పుడో వెళ్ళిపోయింది...'' ఏ
అంది కోమలి.

"సరే! ఎదురింటి డాక్టర్ గోపాల్ని పిల్చుకొస్తా
అంటూ గబగబా వెళ్ళిపోయాడు శ్రీధర్
చేయాలో పాలుపోక అలా నిల్చుండిపో
కోమలి.

వెంటనే వచ్చిన డాక్టర్ గోపాల్, మోహనర
పరీక్షించి, "అయామ్ సో సారీ డాక్టర్ శ్రీ
అంటూ మోహనరావు మరణాన్ని నిర్ధారణ చే

మోహనరావు మరణవార్త బంధువులకు, స్నే
లకు ఓ అరగంటలో చేరిపోయింది. కబురు
కొని ఇంటికొచ్చిన దివ్యను పట్టుకోడం క
యింది. నానమ్మ చనిపోయిన రెండు నెలలకే
గారు కూడా పోవడం ఆ చిన్నారికి పెద్ద దెబ్బ.

కాస్సేపటికి తేరుకున్న దివ్య- తా
రూంలోంచి ఓ డైరీని తెచ్చి శ్రీధర్ కిచ్చి, "డా
తాతగారి డైరీ. తను చనిపోయాక మీకీ డైరీ
న్నారు. 'మీరు చనిపోవడమేంటి తాతగారూ!
ఆరోజు విసుక్కున్నాను కూడా...'' ఏడుస్తూ
దివ్య. డైరీ చదివిన శ్రీధర్ అవాక్కయ్యాడు.

"బాబూ శ్రీధర్! ఇది నాడైరీలోని అతి ముఖ
పేజీ. నీలాంటి కొడుకును కన్నందుకు మీ అ
కాదు- నాకూ గర్వంగా వుంది. ఇక కోడలు-
లమ్మ నిజంగా కోమలమ్మే. వయసు
నన్నూ నా భార్యను బిడ్డల్లా చూసుకున్నా
భార్యాభర్తలిద్దరూ. కృతజ్ఞులం.

నీ తల్లి అంత్యక్రియలు ఆర్భాటంగా చే
దన్న ఇతరుల మాటల్ని బుర్రకెక్కించుకొని
ఘనంగా అంత్యక్రియలు చేయడానికి ప్ర
స్తావేమో! అటువంటి పని మాత్రం చెయ
మీ అమ్మకు లాగే సింపుల్‌గా నన్నూ
నంపు. ఎవరి కీర్తికండూతి కొరకు బాబ
ఆర్భాటపు అంత్యక్రియలు? మరో విప
అమెరికాలో వున్న నీ చెల్లెలు రేఖకి హడా
రమ్మని కబురు చేయకు. తనకు నెమ
ఇన్‌ఫాం చెయ్యి.

నా పెద్దకర్మ రోజు మనకాలనీలో
అనాథ శరణాలయంలోని అన్నార్తులకు ఓ
భోజనం పెట్టించే ఏర్పాటు చెయ్యి. నా
ఎవ్వరూ శోకించకండి.

సెలవు... - నాన్న

ఉబికి వస్తున్న కన్నీళ్ళని బలవంతంగా
కుంటూ డైరీని భార్య చేతిలో పెట్టాడు శ్రీ
పుణ్యలోకానికి, ఓ రెణ్ణెళ్ల వ్యవధిలో త
యిన ఆ పుణ్యదంపతులకు మనసూ
శ్రద్ధాంజలలు సమర్పించారు- శ్రీధర్, కో